విషయము నెం.562 :

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - విశాఖపట్నం - వేలం పాట ద్వారా స్థల విక్రయము - ఐదు అంతస్థుల హోటల్ నిర్మాణము - టి.ఎస్.నెం.971/2ఎ.

---

నగరాభివృద్ధి సంస్థకు 7-98 ఎకరముల స్థలము టి.ఎస్.నెం.971/2ఎ వాల్తేరు వార్డులో షా గ్రూ హోటల్‌కు ఎదురుగా నున్నది. ప్రభుత్వం వారు లేఖ నెం.1666-1?2?/82 ఎం.ఏ. తే.29-12-82 దీ నగరాభివృద్ధి సంస్థకు ఆ స్థలమును వాణిజ్య మండలిగా అభివృద్ధి చేయుమని ఆదేశములు యిచ్చియుంటిరి. కావున, ఆ స్థలములో 2-89 ఎకరముల ఐదు అంతస్థుల హోటల్ నిర్మాణమునకుగాను, ప్రతిపాదించడమైనది.

ప్రభుత్వము వారు జి.ఓ.ఎం.ఎస్.నెం.1183 ఎం.ఏ. తే. 9-11-81 దీలో మధ్య తరగతి, ఉన్నత తరగతి మరియు వాణిజ్య మండలములకు కేటాయింపునకు సూచనలు నిచ్చియుంచిరి. అందులో వాణిజ్యమండలముల కేటాయింపులు బహిరంగ వేలము పాట ద్వారా చేయవలసినదని సూచించిరి. కావున ఐదు అంతస్థుల హోటల్ నిర్మాణమునకు ప్రతిపాదించిన స్థలమును బహిరంగ వేలము వేయుటకు ప్రతిపాదించడమైనది. వాటియొక్క నిబంధనములు నగరాభివృద్ధి సంస్థ వకీలు గారితో చర్చించి ఖరారు చేయవలసి వున్నది.

5 అంతస్థుల హోటల్ నిర్మాణమునకు స్థల కేటాయింపునకు చేసుకోవలసినదిగా పత్రికలో ప్రకటన చేయుడమైనది.

నగరాభివృద్ధి సంస్థలో 1-4-85 తేదీన యూ.డి.ఎస్‌రిచ్, విశాఖపట్నం జిల్లా కలెక్టరు గారు నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం ఉపాధ్యక్షులు, విశాఖ మహాపాలక సంస్థ కమీషనర్ గారు వారి మరియు యితర నగరాభివృద్ధి సంస్థ అధికారులతో జరిగిన సమావేశములో ఎన్.ఆర్.ఐ. వాళ్ళు కూడా బహిరంగ వేలములో పాల్గొన వచ్చునని నిర్ణయించడమైనది.

కావున ఈ అంశమును నగరాభివృద్ధి సంస్థ సర్వ సభ్య సమావేశములో ఆమోదమునకుగాను మరియు భాగస్వాములు కోరుచూ పత్రికా ప్రకటనను జారీచేసిన ఉపాధ్యక్షుల వారి చర్యను రిట్ రేటిఫికేషను చేయుటకుగాను ఉంచడమైనది.

562. ఫైవ్ స్టార్ హోటలుకు కనీసము ఎ 5.00లు స్థలము కావలయును కనుక ఎ 5.00ల స్థలమును ~~నాన్ రెసి~~ నాన్ రెసిడెంట్ ఇండియన్స్, (Non-Resident Indian)కు ఫైవ్ స్టార్ హోటలు నిమిత్తమై కేటాయించవలసినదిగా తీర్మానించడ మైనది.

[signature] 1/5